# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంపుటి : 2 సంచిక : 296 సోమవారం 10 జూన్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను




అట్టహాసంగా సాగిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం

తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా మోదీగా ప్రమాణం

ప్రమాణస్వీకార మహోత్సవానికి తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ హాజరు

# మోదీ తీన్మార్

## మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన మోదీ

## ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఢిల్లీ

లోక్ సభ ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ సాధించిన ఎన్డీఏ కూటమి.. కేంద్ర పగ్గాలు మరోసారి చేపట్టింది. మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. మోదీతో ప్రమాణ స్వీకారం చేయించారు. వరుసగా మూడు సార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. దివంగత, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును సమం చేశారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం అట్టహాసంగా సాగింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా మోదీగా ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి 8 వేల మంది అతిథులను ఆహ్వానించారు. మోదీ - మిగతా3లో



### సాధారణ కార్యకర్తలకు కేంద్రమంత్రి పదవి...

# బీజేపీలోనే సాధ్యం

- తెలంగాణలో బీజేపీకి ఓటు బ్యాంకు పెరిగిందన్న కిషన్ రెడ్డి
- మొదటి నుంచి పార్టీ కోసం పని చేశామని...
  సిద్ధాంతమే ఊపిరిగా ఉన్నామని వ్యాఖ్య
- తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామన్న కిషన్ రెడ్డి
- వచ్చే 5 ఏళ్లలో 3 కోట్ల ఇల్లు ప్రజలకు కట్టి ఇవ్వబోతున్నామని హామీ
- దక్షిణ భారతదేశంలో పార్టీ పటిష్టం చేయడంలో కార్యకర్తలు దృష్టిపెట్టాలి

హైదరాబాద్

రాష్ట్ర బీజేపీ నేతలకు మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. తెలంగాణ నుంచి ఒక కేంద్రమంత్రి, ఒక సహాయ మంత్రి పదవులు ఇచ్చిన బీజేపీ అధిష్ఠానానికి ధన్యవాదాలు చెప్పారు. సాధారణ కార్యకర్తలకు కూడా కేంద్రమంత్రి పదవులు రావడం కేవలం బీజేపీలోనే సాధ్యమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు - మిగతా3లో

## బీజేపీ రాష్ట్రాధ్యక్షుడిగా

# ఈటల!?



- అమిత్ షా నుంచి ఫోన్...
- ఈటలకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి?
- అసోం సీఎంను కలవాలని ఈటలకు అమిత్ షా సూచన
- హిమంత బిశ్వశర్మతో సమావేశమైన ఈటల రాజేందర్
- బీజేపీ అధ్యక్ష బాధ్యతల అంశం చర్చకు వచ్చినట్లుగా కథనాలు

హైదరాబాద్:

కేంద్రంలో మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టబోతున్న తరుణంలో అనేక రాష్ట్రాల్లో ఎంపీలకు మంత్రి పదవులు వరించాయి. తెలంగాణలో కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రి పదవులు వరించాయని ప్రచారం సాగుతోంది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వంలో పదవిని ఆశించిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆశాభంగం తప్పలేదు. ఆయన్ని బుజ్జగించేందుకుగానూ కాషాయపార్టీ బీజేపీ రాష్ట్రాధ్యక్ష పదవిని ఈటలకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్‌ని అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించి, ఆ స్థానంలో కిషన్ రెడ్డిని కూర్చోబెట్టారు. ఇప్పుడు వారిద్దరిని కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని చూస్తున్న మోదీ - షా ద్వయం రాష్ట్రంలో పార్టీ పగ్గాలను ఈటలకు అప్పగించాలని భావిస్తోందట. మంత్రి పదవి ఆశించి - మిగతా3లో

# అక్షర యోధుడికి వీడ్కోలు



- రామోజీరావు అంత్యక్రియలు పూర్తి..
- రామోజీరావు పాడె మోసిన నారా చంద్రబాబు
- ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో కొడుకు కిరణ్ చేతులమీదుగా అంతిమ సంస్కారాలు
- అంత్యక్రియల స్థలాన్ని(స్మారక కట్టడం) ముందుగానే నిర్ణయించుకున్న రామోజీరావు

హైదరాబాద్

రామోజీ ఫిల్మ్ సిటీలోని స్మృతివనంలో రామోజీ గ్రూపు సంస్థల అధినేత, మీడియా మొఘల్ రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో కొడుకు కిరణ్ చేతులమీదుగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంతిమయాత్రను ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసం నుంచి రామోజీ గ్రూపు సంస్థల కార్యాలయాల మీదుగా స్మారక కట్టడం వరకు నిర్వహించారు. కార్యక్రమంలో సినీ, రాజకీయ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం తరఫున ముగ్గురు అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ పోలీసులు గౌరవవందనం చేశారు. చంద్రబాబు, నారా లోకేశ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, నామా నాగేశ్వరరావు, వి.హనుమంతరావు, కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, సుజనా చౌదరి, - మిగతా3లో



## కల్పనా సోరెన్ వచ్చేశారు... జాగ్రత్త

- ఝార్ఖండ్ సీఎంకు బీజేపీ ఎంపీ హెచ్చరిక
- మనీలాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ అరెస్ట్
- సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంపాయీ సోరెన్
- ఉప ఎన్నికల్లో హేమంత్ భార్య కల్పన విజయం
- కల్పన వచ్చారు... జాగ్రత్త అంటూ బీజేపీ ఎంపీ హెచ్చరిక

# అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



- రాష్ట్ర వ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే వాటన్నింటినీ ఆపేస్తాం
- రెవిన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ప్రజల కష్టపలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చింది
- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం

ఖమ్మం

గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే వాటన్నింటినీ ఆపేస్తామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన తిరుమలాయ పాలెంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. రెవిన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కాని భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి - మిగతా3లో

# ఒడిశా బీజేపీ సీఎం పదవిపై ఉత్కంఠ



ఒడిశాలో తొలిసారి అధికారం దక్కించుకున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. ప్రమాణ స్వీకార తేదీని జూన్ 10గా నిర్ణయించగా.. తాజాగా దానిని 12కు వాయిదా వేశారు. ప్రధాని మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉండటంతో బీజేపీ పెద్దలంతా బిజీ బిజీగా గడపనున్నారు. ఈ క్రమంలోనే ప్రమాణ స్వీకార తేదీని వాయిదా వేసినట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన తరువాతి రోజే కొత్తగా ఎన్నికైన ఎంపీలతో మోదీ భేటీ కానున్నారు. జూన్ 11న ఒడిశా బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరగనుంది. ఈ క్రమంలోనే ఒడిశా కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వాయిదాపడింది.

**తెరపైకి మరొకరు..**

ప్రమాణ స్వీకారానికి ముహుర్తం ఖరారైనా ఒడిశా ముఖ్యమంత్రి పీఠం ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. సీఎం పదవిని ఆశిస్తున్న వారు చాలా మంది ఉండటంతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. పదవిని ఆశిస్తున్న వారిలో బీజేపీ సీనియర్ నేత సురేశ్ పుజారీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన ఢిల్లీకి బయల్దేరి వెళ్లడంతో ఆశావహుల జాబితాలో ఆయన పేరు ఉంటుందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. సురేశ్ పూజారీ 2019 ఎన్నికల్లో బార్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజరాజ్‌నగర్ స్థానం నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే సీఎం ఎవరనేది బీజేపీ ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. త్వరలోనే ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరోవైపు భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో సీఎం ప్రమాణ స్వీకారానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో 147 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 78 చోట్ల విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. 25 ఏళ్లుగా అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ ఓటమిపాలైంది.

# మోదీ కేబినెట్‌లో వీరంతా ఔట్




భారత ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ వరుసగా మూడోసారి మరికొద్ది గంటల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మోదీతో పాటు ఆయన కేబినెట్‌లో ఉండే ఎంపీలపై క్లారిటీ వచ్చింది. మొత్తం 57 మంది మంత్రులు ఇవాళ ప్రమాణం చేయనున్నారు. అయితే గత మోదీ మంత్రివర్గంలో కీలకంగా ఉన్న కొందరికి ప్రస్తుత మంత్రివర్గంలో చోటు దక్కనట్లు తెలుస్తోంది. ఎంపీలుగా గెలిచినా.. వారికి మొదటి విడత మోదీ కేబినెట్‌లో అవకాశం లభించలేదు. గత మోదీ కేబినెట్‌లో మంత్రులుగా ఉన్న నిసిత్ ప్రమాణిక్, నారాయణ్ రాణే, స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్ వంటి కీలక నేతలు మోదీ 3.0 కేబినెట్ నుంచి ఔట్ అయినట్లు తెలుస్తోంది. కొంతమంది ఎన్నికల్లో ఓడిపోవడంతో మంత్రి పదవి దక్కకపోగా.. మరికొందరు ఎంపీలుగా గెలిచినా కేబినెట్‌లో చోటు లభించలేదు. అమేథీ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన స్మృతి ఇరానీ మోదీ 3.0 నుంచి ఔట్ అయ్యారు. ఎన్నికల్లో విజయం సాధించిన పురుషోత్తం రూపాలాకు కొత్త ప్రభుత్వంలో చోటు దక్కలేదు. కేరళలోని తిరువనంతపురం నుంచి బీజేపీ అభ్యర్థిగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్‌కు గట్టి పోటీ ఇచ్చి ఓటమి చెందిన రాజీవ్ చంద్రశేఖర్‌కు మోదీ కొత్త కేబినెట్‌లో అవకాశం లేనట్లు తెలుస్తోంది. ఖేరీ లోక్‌సభ స్థానం నుంచి ఓటమిచెందిన అజయ్ మిశ్రా తేనీ, హిమాచల్‌లోని హమీర్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందిన అనురాగ్ ఠాకూర్‌కు కేంద్రమంత్రి మండలిలో చోటు దక్కనట్లు తెలుస్తోంది.

**గతంలో మంత్రులుగా ఉండి అవకాశం కోల్పోయినవాళ్లు..**

నారాయణ్ రాణే, అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, అర్జున్ ముండా, స్మృతి ఇరానీ, ఆర్కే సింగ్, మహేంద్ర నాథ్ పాండే, అశ్విని కుమార్ చౌబే, వీకే సింగ్, సాధ్వి నిరంజన్ జ్యోతి, సంజీవ్ బలియన్, రాజీవ్ చంద్రశేఖర్, దర్శన జర్దోష్, వి మురళీధరన్, మీనాక్షి లేఖి గత మోదీ కేబినెట్‌లో పనిచేశారు. ప్రస్తుతం మోదీ 3.0లో వీరికి అవకాశం దక్కలేదు.

**సీనియర్లకు అవకాశం..**

తాజా మోదీ కేబినెట్‌లో పలువురు సీనియర్లకు అవకాశం ఇస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రులు కొందరిని కొత్త కేబినెట్‌లోకి తీసుకున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, హర్యానా మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్‌ను మోదీ తన టీమ్‌లో చేర్చుకోవడంతో గత మంత్రివర్గంలోని కొందరు పదవులు కోల్పోయినట్లు తెలుస్తోంది. దీంతో కొందరికి అవకాశం కోల్పోయినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**కేబినెట్‌లో ఎవరంటే..**

జ్యోతిరాదిత్య సింధియా, భూపేంద్ర యాదవ్, ప్రహ్లాద్ జోషి, గిరిరాజ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, జితేంద్ర సింగ్, ఎస్పీఎస్ బాఘెల్, అన్నపూర్ణా దేవి, వీరేంద్ర కుమార్, పంకజ్ చౌదరి, శోభా కరంద్లాజే, కృష్ణ పాల్ గుర్జార్, ఎల్ మురుగన్ మోదీ కేబినెట్‌లో మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. తెలంగాణ నుంచి జి కిషన్ రెడ్డికి మోదీ కేబినెట్‌లో మరోసారి అవకాశం లభించింది.

## విగ్రహానికి పూలదండ వేస్తుండగా కూలిన క్రేన్ లిఫ్ట్.. తర్వాత ఏం జరిగిందంటే?



**భోపాల్:** విగ్రహానికి పూలదండ వేస్తుండగా క్రేన్ లిఫ్ట్ కూలింది. దీంతో దానిలో ఉన్న ఇద్దరు నాయకులు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. మహారాణా ప్రతాప్ జయంతి నేపథ్యంలో భోపాల్‌లోని విగ్రహానికి పూలమాల వేసేందుకు 66వ వార్డు కౌన్సిలర్ జితేంద్ర సింగ్ రాజ్‌పుత్ ప్రయత్నించారు. తన బంధువుతో కలిసి క్రేన్ లిఫ్ట్‌లో 20 అడుగుల ఎత్తుకు వెళ్లారు. విగ్రహం దగ్గరకు లిఫ్ట్‌ను తీసుకెళ్లాలని క్రేన్ ఆపరేటర్‌కు సూచించారు. కాగా, మహారాణా ప్రతాప్ విగ్రహం వద్దకు క్రేన్ లిఫ్ట్ చేరగా పూలదండ వేసేందుకు జితేంద్ర సింగ్ రాజ్‌పుత్ ముందుకు వంగారు. అయితే లిఫ్ట్ వెల్డింగ్ విరిగిపోవడంతో అది కూలిపోయింది. దీంతో అందులో ఉన్న జితేంద్ర సింగ్, అతడి బంధువు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో జితేంద్ర సింగ్ కాలు విరిగింది. వారిద్దరిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# నన్ను క్షమించండి

## బీజేడీ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్న వీకే పాండియన్



**భువనేశ్వర్:** ఒడిశా ప్రజలు తనను క్షమించాలని బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ కీలక అనుచరుడు వీకే పాండియన్ అన్నారు. నవీన్ పట్నాయక్‌ను శాసిస్తున్నట్లుగా, ఆయన రాజకీయ వారసుడిగా ప్రచారం జరుగడం, ఎన్నికల్లో బీజేడీ ఓటమి నేపథ్యంలో క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఆదివారం ఒక వీడియో సందేశాన్ని పాండియన్ విడుదల చేశారు. చిన్న పల్లెకు చెందిన అతి సామాన్య కుటుంబం నుంచి తాను వచ్చానని తెలిపారు. ఐఏఎస్‌లో చేరి ప్రజలకు సేవ చేయాలనేది తన చిన్ననాటి కోరిక అని చెప్పారు. భగవంతుడైన జగన్నాథుడు దానిని సాకారం చేశారని అన్నారు. కాగా, తన కుటుంబం మూలాలు కేంద్రపారాకు చెందినవి కావడంతో తమిళనాడు నుంచి ఒడిశాకు తాను వచ్చినట్లు వీకే పాండియన్ తెలిపారు. ఒడిశా గడ్డపై అడుగు పెట్టిన తొలి రోజు నుంచే అపారమైన ప్రజల ప్రేమ, గౌరవం తనకు లభించాయని చెప్పారు. ప్రజల కోసం తాను చాలా కష్టపడి పనిచేశానని అన్నారు. తనకున్న ఏకైక ఆస్తి తన పూర్వికుల నుంచి సంక్రమించినదని వివరించారు. 'ఈ జీవితకాలంలో నేను సంపాదించిన అతిపెద్ద సంపాదన ఒడిశా ప్రజల ప్రేమ, ఆప్యాయత వారి ఆదరాభిమానాలు' అని అన్నారు. మరోవైపు 12 ఏళ్ల కిందట ప్రభుత్వ అధికారిగా స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన తాను తన గురువైన నవీన్ పట్నాయక్‌కు సహాయం చేసేందుకే బీజేడీలో చేరినట్లు వీకే పాండియన్ తెలిపారు. ఇదే తన ఏకైక ఉద్దేశమని, నిర్దిష్ట రాజకీయ పదవి లేదా అధికారం కోసం తనకు ఎలాంటి కోరిక లేదని చెప్పారు. తాను రాజకీయ అభ్యర్థిని కాదన్న ఆయన, బీజేడీలో ఏ పదవిని నిర్వహించలేదని వెల్లడించారు. 'కొన్ని అవగాహనలు, కథనాలను సూటిగా సెట్ చేయాలనుకుంటున్నా. బహుశా ఈ రాజకీయ కథనాలను సరైన సమయంలో సమర్థవంతంగా ఎదుర్కోలేకపోవడమే నా లోటు' అని అన్నారు. కాగా, రాజకీయాల్లో చేరాలనే తన ఉద్దేశం కేవలం నవీన్‌బాబుకు సహాయం చేయడం కోసమేనని వీకే పాండియన్ స్పష్టం చేశారు. 'ఇప్పుడు క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా. ఈ ప్రయాణంలో ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి. నాపై జరిగిన ప్రచారం వల్ల బీజేడీకి నష్టం జరిగి ఉంటే క్షమించండి' అని అన్నారు. ఒడిశాను ఎప్పుడూ తన హృదయంలో ఉంచుకుంటానని, గురువు నవీన్‌బాబును తన శ్వాసలో ఉంచుకుంటానని పాండియన్ తెలిపారు. ఒడిశా, నవీన్ పట్నాయక్ శ్రేయస్సు కోసం జగన్నాథుడిని ప్రార్థిస్తానని ఆయన అన్నారు.

## కల్పనా సోరెన్ వచ్చేశారు... జాగ్రత్త

సీఎం చంపాయి సోరెన్ గారూ, జాగ్రత్తగా ఉండండి... కల్పనా సోరెన్ వచ్చేశారంటూ బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే ఝూర?ండ్ ముఖ్యమంత్రిని హెచ్చరించారు. మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది జనవరిలో మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్ అయ్యారు. అప్పుడు ఆయన రాజీనామా చేయడంతో సతీమణి కల్పన సోరెన్‌కు అవకాశం దక్కుతుందని భావించారు. కానీ పార్టీ సీనియర్ నేత చంపాయి సోరెన్ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఇటీవల గాండేయ్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికలో హేమంత్ సోరెన్ భార్య కల్పానా సోరెన్ విజయం సాధించారు. ఈ క్రమంలో బీజేపీ ఎంపీ నిషికాంత్ ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. చంపాయి సోరెన్ జాగ్రత్తగా ఉండండి... కల్పనా సోరెన్ వచ్చేశారని ఆయన పేర్కొన్నారు. రానున్న వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి అన్నారు. తద్వారా, మరికొన్నిరోజుల్లో జేఎంఎం పార్టీలో అంతర్గత కలహాలు మొదలవుతాయని పరోక్షంగా అన్నారు.

## నితీశ్‌కు 'ప్రధాని' ఆఫర్‌పై మరో ట్విస్ట్



జనతాదళ్ (యు) అధినేత, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ఇండియా కూటమి 'ప్రధాని' పదవి ఆఫర్ చేసిందని ఇటీవల ఆ పార్టీ నేత కేసీ త్యాగి చేసిన వ్యాఖ్యలు ఎంత దుమారం రేపాయో అందరికీ తెలుసు. ఆ కూటమిలోని కొందరు అగ్రనేతలు నేరుగా నితీశ్‌ను సంప్రదించి ప్రధాని పదవి ఆఫర్ చేసేందుకు ప్రయత్నం చేశారని, కానీ ఆయన దాన్ని తిరస్కరించారని త్యాగి చెప్పారు. అయితే.. ఈ వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని కాంగ్రెస్ పార్టీ తోసిపుచ్చింది. ఇప్పుడు ఈ వ్యవహారంలో మరో ట్విస్ట్ వెలుగుచూసింది. ఈ అంశంపై జేడీయూ ఎంపీ సంజయ్ ఝా కుండబద్దలయ్యే వాస్తవాన్ని బయటపెట్టారు. నితీశ్ కుమార్‌కు అత్యంత నమ్మకస్తుడైన సంజయ్ ఝా మాట్లాడుతూ.. త్యాగి చేసిన వ్యాఖ్యల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. నితీశ్‌కు ఇండియా కూటమి ప్రధాని పదవి ఆఫర్ చేసిందన్న సమాచారం తమ పార్టీకి అందలేదని, స్వయంగా నితీశ్‌కు సైతం ఈ విషయం తెలియదని పేర్కొన్నారు. తనకు అవగాహన ఉన్నంతవరకూ.. ఇండియా కూటమి నుంచి నితీశ్‌కు అలాంటి ఆఫర్ ఏమీ రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అసలు త్యాగి అలా ఎందుకు మాట్లాడారో తనకు తెలియదని చెప్పారు. దీన్ని బట్టి చూస్తే.. కేసీ త్యాగి ఇండియా కూటమి ఇమేజ్‌ని దెబ్బతీసేందుకు.. ఉద్దేశపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**కేసీ త్యాగి చేసిన వ్యాఖ్యలేంటి?**

ఒక జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేసీ త్యాగి మాట్లాడుతూ.. "నితీశ్ కుమార్‌కు ఇండియా కూటమి నుంచి ప్రధాని పదవి ఆఫర్ వచ్చింది. ఎవరైతే ఆ కూటమికి నితీశ్‌ను కన్వీనర్ అయ్యేందుకు అనుమతించలేదో.. ఆ వ్యక్తుల నుంచే ఈ ఆఫర్ ఆయనకు వచ్చింది. కానీ తాను ఎన్డీఏ కూటమిలోనే కొనసాగుతానని చెప్పి, ఆ ఆఫర్‌ని నితీశ్ తిరస్కరించారు" అని చెప్పుకొచ్చారు. కానీ.. ఈ ఆఫర్ చేసిన నాయకుల పేర్లను మాత్రం ఆయన బయటపెట్టలేదు. ఆ కూటమిలో సరైన మర్యాద దక్కకపోవడం వల్లే నితీశ్ ఎన్డీఏలోకి చేరారన్నారు. అయితే.. నితీశ్‌కు ప్రధాని ఆఫర్ రాలేదని సొంత పార్టీ ఎంపీనే చెప్పడంతో.. త్యాగి చెప్పిందంతా అబద్ధమని తేటతెల్లమైంది.

**కాంగ్రెస్ పార్టీ క్లారిటీ**

కాంగ్రెస్ పార్టీ సైతం కేసీ త్యాగి వాదనలను తోసిపుచ్చింది. ఆయన చెప్పిందంతా అబద్ధమని మండిపడింది. కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ఈ అంశంపై మాట్లాడుతూ.. "కేసీ త్యాగి చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదు. అలాంటి సమాచారం మాకు అందలేదు. నాకు తెలిసి.. కేసీ త్యాగి ఒక్కరికే ఈ విషయం తెలిసి ఉంటుంది" అంటూ సెటైరికల్‌గా రియాక్ట్ అయ్యారు. ఎన్నికల ఫలితాలొచ్చాక తాము నితీశ్‌కుమార్‌ని సంప్రదించలేదని, ఇదొక అసత్య ప్రచారమని ఆయన తేల్చి చెప్పారు.

## రాజీవ్ చంద్రశేఖర్‌లో నిర్వేదం..

### ప్రజా జీవితానికి దూరమని కుండబద్ధలు..!



కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన 18 ఏండ్ల ప్రజా జీవితానికి గుడ్ బై చెబుతున్నట్లు పేర్కొంటూ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' లో పోస్టు పెట్టారు. అయితే పార్టీ కోసం నాకుడిగా కొనసాగుతానని పేర్కొన్నారు. 'ఈ రోజు నా 18 ఏండ్ల రాజకీయ జీవితానికి కర్టెన్స్ దించేస్తున్నా. టీం మోదీ 2.0లో ప్రధాని నరేంద్రమోదీతో కలిసి పని చేసినందుకు గర్వ పడుతున్నాను. లోక్ సభ ఎన్నికల్లో ఓటమి పాలైన నేను ముందుగా నా 18 ఏండ్ల ప్రజా జీవితానికి దూరం కావాలని అనుకోలేదు' అని ట్వీట్ చేశారు. 'నాతో కలిసి పని చేసిన వారికి, నాకు మద్దతునిచ్చిన వారికి, ప్రత్యేకించి నాకు శక్తిని ప్రసాదించిన, స్ఫూర్తినిచ్చిన కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు. గత మూడేండ్లుగా ప్రభుత్వంలో సహచర మంత్రులుగా పని చేసిన వారికి కూడా ధన్యవాదాలు. నేను పార్టీ కోసం మద్దతు కొనసాగిస్తాను' అని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా రాజీవ్ చంద్రశేఖర్.. తిరువనంతపురం నుంచి పోటీ చేశారు. అక్కడి నుంచి మూడు సార్లు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ నేత శశి థరూర్ తో జరిగిన పోటాపోటీ ఎన్నికల్లో 16,077 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.

## పంచారామ క్షేత్రాలైన ద్రాక్షారామం, సామర్లకోట ఆలయాల్లో శివలింగాలకు రసాయనిక మరమ్మతులు

**పంచారామాలుగా ప్రసిద్ధికెక్కిన ద్రాక్షారామం, సామర్లకోట ఆలయాలు**

**ఆలయాలను సందర్శించిన కేంద్ర పురావస్తు శాఖ అధికారులు**

**ఇక్కడి శివలింగాలకు రసాయన సంరక్షణ కల్పిస్తామని వెల్లడి**



ప్రముఖ శైవక్షేత్రాలు, పంచారామాలుగా ప్రసిద్ధికెక్కిన ద్రాక్షారామం, సామర్లకోట ఆలయాల్లో శివలింగాలకు రసాయనిక రక్షణ కల్పించనున్నారు. కేంద్ర పురావస్తు శాఖ డిప్యూటీ సూపరింటిండెంట్ వి.కోటయ్య నేడు ద్రాక్షారామం, సామర్లకోట ఆలయాలను సందర్శించారు. ఈ ఆలయాల గర్భగుడిలోని శివలింగాల భౌతికస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ, శివలింగాలకు రసాయనిక మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఘన వారసత్వం ఉన్న దేవాలయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్న లక్ష్యంతో, ఆయా దేవాలయాలను వివిధ పద్ధతుల్లో సంరక్షిస్తున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే ద్రాక్షారామం, సామర్లకోట ఆలయాల్లోని శివలింగాలను రసాయనాలతో సంరక్షిస్తున్నామని కోటయ్య వివరించారు.

# అక్షర యోధుడికి చివరి వీడ్కోలు

-మొదటిపేజీ తరువాయి

జూపల్లి కృష్ణారావు, అరికెపూడి గాంధీ, వెనిగండ్ల రాము సహా పలువురు ప్రముఖులు పాల్గొన్ని కన్నీటి వీడ్కోలు పలికారు. రామోజీ గ్రూపుల సిబ్బందిని, లక్షలాది మంది శ్రేయోభిలాషులను శోకసద్రంలో నెట్టి ఆయన వెళ్లిపోయారు. తన అంత్యక్రియల స్థలాన్ని(స్మారక కట్టడం) ముందుగానే రామోజీరావు నిర్ణయించుకున్నారు. దాన్ని ఉద్యానవంగా తీర్చిదిద్దారు. అక్కడే దహన సంస్కారాలు నిర్వహించాలని కుటుంబసభ్యులకు ముందుగానే ఆయన చెప్పారు.

**రామోజీరావు పాడె మోసిన నారా చంద్రబాబు**

మీడియా మొఘల్, ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అంతిమయాత్రలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. శనివారం మధ్యాహ్నం నుంచి రామోజీ ఫిల్మ్ సిటీలో ఉన్న బాబు.. ఇవాళ అంతిమ సంస్కారాల్లో కూడా పాల్గొన్నారు. రామోజీరావుకు అంజలి ఘటించిన చంద్రబాబు.. స్మృతివనం వరకు పాడె మోసారు. దు:ఖం ఆపుకోలేక.. తీవ్ర భావోద్వేగంతోనే ఈ కార్యక్రమంలో టీడీపీ అధినేత పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర 11:00 గంటలకు స్మృతివనం చేరుకుంది. పెద్ద ఎత్తున సినీ, రాజకీయ ప్రముఖులు, తెలుగు రాష్ట్రాల ప్రముఖులు, ఈనాడు సంస్థల ఉద్యోగులు, వీరాభిమానులు.. రామోజీరావును కడసారి చూసేందుకు తరలివచ్చి వీడ్కోలు పలికారు.

**రామోజీరావు ఇచ్చిన ఆ సూచన ఎప్పటికీ మరువను: నారా లోకేశ్**

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు అంత్యక్రియలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హాజరయ్యారు. ఫిలింసిటీలోని రామోజీరావు నివాసం



నుంచి స్మారక ప్రదేశం వరకు జరిగిన అంతిమయాత్రలో లోకేశ్ కూడా పాల్గొన్నారు. అక్షర యోధుడికి చివరి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, రామోజీరావు నాకు మార్గదర్శకులు అని తెలిపారు. రైతు కుటుంబం నుంచి అధికార పార్టీలను ప్రశ్నించే స్థాయికి వచ్చిన రామోజీరావుది ఓ చరిత్ర అని కొనియాడారు. "నా లాంటి యువతకు ఆయన స్ఫూర్తి ప్రదాత. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజల గొంతు వినిపించే తత్వం రామోజీరావుది. ఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధాన నిర్ణయాలు తీసుకున్నా రామోజీరావు సహించేవారు కాదు. ఏరంగంలో చేయి పెడితే ఆ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దారు. ప్రజలకు అండగా ఉండి సేవ చేస్తూ, వారి జీవితాల్లో మార్పు తీసుకురమ్మని రామోజీరావు నాకు నిత్యం ఇచ్చే సూచన ఎప్పటికీ మరువను. రామోజీరావు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరం" అని వివరించారు

# జగిత్యాలలో ఇన్విజిలేటర్ అత్యుత్సాహం..

## పరీక్ష కేంద్రం ఎదుట గ్రూప్ -1 అభ్యర్థుల నిరసన

**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం (జూన్ 9) టీజీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే జగిత్యాల జిల్లాలోని ఓ పరీక్ష కేంద్రంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఓ ప్రైవేటు కాలేజీలో పరీక్ష జరుగుతున్న సమయంలో ఇన్విజిలేటర్ అత్యుత్సాహంతో అభ్యర్థులకు తప్పుడు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాడు. పరీక్ష ముగియడానికి ఇంకా అరగంట ఉందనంగా.. ఇంకా ఐదు నిమిషాలే ఉందని అభ్యర్థులను తొందర పెట్టాడు. దీంతో సదరు ఇన్విజిలేటర్ అత్యుత్సాహం కారణంగా సమయం మించి పోతుందని అభ్యర్థులు తొందరలో ఓఎమ్ఆర్ షీట్‌లో ఏదో ఒక ఆన్సర్‌ను బబుల్ చేశారు. తీరా చేస్తే ఇంకా సమయం ఉందని తెలియడంతో ఆ గదిలోని గ్రూప్1 అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇన్విజిలేటర్ తొందర పెట్టినందున కొన్ని ప్రశ్నలకు ఏదో ఒక ఆన్సర్ పెట్టి పరీక్ష త్వరగా ముగించామని, దీంతో తమకు మార్కులు తగ్గే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ 1 పరీక్షకు హాజరైన అభ్యర్థులు ఓఎమ్ఆర్ షీట్‌పై పెన్సిల్‌తో కాకుండా.. బ్యాక్ లేదా బ్లూ కలర్ పెన్ను మాత్రమే వినియోగించాలని హాల్ టికెట్లపై కమిషన్ స్పష్టం పేర్కొంది. దీంతో అభ్యర్థులంతా పెన్‌తోనే ఆన్సర్లను బబుల్ చేశారు. తప్పుగా గుర్తించిన సమాధానాలను ఎరైజర్‌తో చెరిపి సరైన సమాధానం పెట్టేందుకు అవకాశం లేకుండా పోయింది.



ఇన్విజిలేటర్ చేసిన తప్పిదానికి తామంతా సరైన సమాధానాలు గుర్తించకుండానే ఓఎమ్ఆర్ షీట్ నింపేశామని, తమకు మార్కులు తక్కువవచ్చే అవకాశం ఉందని ఆ గదిలోని అభ్యర్థులంతా ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ కాలేజీ ఎదుట వారంతా నిరసన చేపట్టారు.

# ఇక పాలన పై శ్రద్ధ...

**హైదరాబాద్ :** ఎన్నికల కోడ్ ముగియంటంతో తెలంగాణ ప్రభుత్వం పాలనపై దృష్టి సారించింది. గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అంశాలలో ప్రాధాన్యతల ఆధారంగా ఒక్కొక్క దాని మీదా ముఖ్యమంత్రి, మంత్రులు దృష్టి సారిస్తున్నారు. సామాన్యులు తమ సమస్యలను చెప్పుకునేందుకు ఉద్దేశించిన ప్రజావాణి కార్యక్రమాన్ని శుక్రవారం తిరిగి ప్రారంభించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావటంతో గతంలో వాయిదా పడిన టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల ఫైలును ఒకటి రెండు రోజుల్లో సీఎం క్లియర్ చేయనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సామాన్యులకు మెరుగైన సేవలు అందేందుకు 5 వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. అలాగే రైతు రుణమాఫీ, ధరణి వంటి అంశాలతో బాటు రూ. 850 కోట్లతో రాష్ట్రంలోని రోడ్ల నిర్మాణం, రేషన్ షాపుల ద్వారా నిత్యావసరాల సరఫరా వంటి ప్రాధాన్యతా అంశాలపై ప్రభుత్వం వడివడిగా నిర్ణయాలు తీసుకోనుంది.రేవంత్ రెడ్డి సీఎం కాగానే.. ప్రజలు తమ సమస్యలు నేరుగా ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో కేసీఆర్ అధికారిక నివాసంగా ఉన్న ప్రగతి భవన్‌ను ప్రజలకు అంకితం చేస్తూ దానికి జ్యోతిబా పూలే పేరు పెట్టి ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజలు నేరుగా తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించారు. కోడ్ కారణంగా తిరిగి ఈ కార్యక్రమం శుక్రవారం నుంచి మొదలైంది. పెద్ద సంఖ్యలో ప్రజలు క్యూలు కట్టి తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు అందిస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి ఇన్‌ఛార్జ్‌గా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే.తొలుత.. ఈ జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభం కావటంతో శుక్రవారం ప్రభుత్వం టీచర్ల పదోన్నతులు, బదిలీలకు నోటిఫికేషన్ జారీ చేసింది. విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్దే ఉండటంతో ఇప్పటికే అధికారులు బదిలీలు, ప్రమోషన్ల ఫైలును ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపటం, శుక్రవారం దానికి ఆమోదముద్ర పడటంతో షెడ్యూల్ విడుదలైంది. నిజానికి 2023 ఆగస్టు, సెప్టెంబరు నెలలోనే బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, పదోన్నతుల విషయంలో టెట్ నిబంధన తప్పనిసరి అంటూ హైకోర్టు తీర్పు రావటం, జీవో 317 కారణంగా ఇతర జిల్లాల టీచర్లు రాజధాని పరిధిలోని రంగారెడ్డి జిల్లాకే రావటం ఎక్కువ కావటంతో స్థానికులమైన తమకు నష్టం జరుగుతోందని ఇక్కడి టీచర్లు హైకోర్టును ఆశ్రయించటంతో అప్పట్లో ఈ బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ అరాకొరాగా జరిగింది. తీర్పు వచ్చేనాటికి వివాదం లేని బదిలీలు, ప్రమోషన్లు మాత్రం పూర్తయ్యాయి. అసంపూర్తిగా మిగిలిన ఈ ప్రక్రియను రెండు రోజుల్లో ఆరంభించి పూర్తిచేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో 6 వేలమంది సెకండ్ గ్రేడ్ టీచర్లు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందనుండగా, 2400 మంది హెడ్మాస్టర్లు కానున్నారు. గతంలో హైకోర్టు ఇచ్చిన మరో తీర్పును అనుసరించి 8,630 మంది భాషా పండితులకు, 1,819 మంది పీఈటీలు కూడా ఈసారి స్కూల్ అసిస్టెంట్లు కానున్నారు.వైద్యవిద్య, వైద్యవిధాన పరిషత్, ప్రజారోగ్యశాఖలో 5348 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని రెండున్నర నెలల క్రితమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించగా, ఈ ఉద్యోగాలకు ఆర్థిక శాఖ అనుమతి కూడా లభించింది. అయితే, కోడ్ కారణంగా ఇది నిలిచిపోయింది. వైద్య, ఆరోగ్యసేవల రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్‌బీ) ద్వారా పోస్టులు భర్తీ కానున్నాయి. కొత్త వైద్యకళాశాలలు రావడంతో పాటు వైద్య, ఆరోగ్య సేవలు జాప్యం లేకుండా పూర్తిస్థాయిలో అందించాలని జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసీ) నిబంధనలు కఠినతరం చేయడంతో ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ ఉద్యోగాల భర్తీని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మొత్తం ఉద్యోగాల్లో 3235 పోస్టులు వైద్యవిద్య డైరెక్టరేట్ పరిధిలో ఉండగా, మిగిలిన 2,113 ఉద్యోగాలు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, వైద్య విధాన పరిషత్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, ఔషధ నియంత్రణ మండలి (డీసీఏ), ఆయుష్, ఎంఎన్‌జే కేన్సర్ ఆసుపత్రి పరిధిలో ఉన్నాయి. వీటిలో 1610 వైద్యుల పోస్టులు, 596 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, 1014 సివిల్ అసిస్టెంట్ సర్జెన్లు, 764 ల్యాబ్ టెక్నీషియన్, 191 ఫార్మసి స్టులు, 85 ఏఎన్ఎంల పోస్టులున్నాయి. పంద్రాగస్టులోగా ఒకేసారి రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసే దిశగా రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. తెలంగాణలో సుమారు 30 లక్షల మందికి పైగా రుణమాఫీ చేయాల్సి ఉండగా, సగటున దీనికి రూ. 35 వేల కోట్లు అవసరం అవుతాయని ప్రభుత్వం ఇప్పటికే ఒక అంచనాకు వచ్చింది. రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పిటికే తమ ఆలోచనను ఆర్బీఐ, కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకురావటమే గాక రుణమాఫీ కార్పొరేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తోంది. ముందుగా బ్యాంకులను ఒప్పించి, వారి రుణాలను ప్రభుత్వ ఖాతాకు బదలాయించి, బ్యాంకుల నుంచి రుణమాఫీకి సరిపడా మొత్తాన్ని తీసుకుని, ఆ బాకీని వడ్డీతో సహా నెలవారీ కిస్తీలుగా కట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, వాణిజ్య పన్నుల శాఖల ద్వారా వచ్చే ఆదాయాపు లెక్కలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. అదే విధంగా, తెలంగాణలోని మొత్తం వ్యవసాయ భూమిలో దాదాపు 45 శాతం మేర సాగులోనే లేదని, అయినా రైతుబంధు సాయాన్ని గత ప్రభుత్వం విడు

## సాధారణ కార్యకర్తలకు కేంద్రమంత్రి పదవి... బీజేపీలోనే సాధ్యం



-మొదటిపేజీ తరువాయి

కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తలు మండుటెండలను కూడా లెక్క చేయకుండా పార్టీ గెలుపు కోసం... అభ్యర్థుల గెలుపు కోసం పని చేశారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఓటు బ్యాంకు పెరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్రమంత్రులు అయిన తాను, బండి సంజయ్, శ్రీనివాసవర్మ మొదటి నుంచి పార్టీ కోసం పని చేశామని... సిద్ధాంతమే ఊపిరిగా బతికామన్నారు. సాధారణ కార్యకర్తలకు కేంద్రమంత్రి పదవులు రావడం గర్వంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే 5 ఏళ్లలో 3 కోట్ల ఇల్లు ప్రజలకు కట్టి ఇవ్వబోతున్నామని హామీ ఇచ్చారు. దక్షిణ భారతదేశంలో పార్టీ పటిష్టం చేయడంలో కార్యకర్తలు దృష్టిపెట్టాలన్నారు. ప్రమాణస్వీకారం సందర్భంగా దేశమంతా సంబరాల కార్యక్రమాలు నిర్వహించాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**పార్టీ మంచి అవకాశం ఇచ్చింది: శ్రీనివాసవర్మ**

పార్టీ తనకు మంచి అవకాశమిచ్చిందని శ్రీనివాస వర్మ అన్నారు. తన గెలుపు కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు అహర్నిశలు పని చేశారని గుర్తు చేసుకున్నారు. తన విజయం కోసం పాటుపడిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మంత్రిగా ఎలా పని చేయాలో మోదీ చెప్పారని తెలిపారు. తాను ఈస్థాయికి చేరుకోవడానికి కార్యకర్తలు కారణమన్నారు.

## అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



-మొదటిపేజీ తరువాయి

చేస్తానన్నారు. తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం, ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదేనని మంత్రి పొంగులేటి అన్నారు. అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇళ్ళపై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

## బీజేపీ రాష్ట్రాధ్యక్షుడిగా ఈటల!?

-మొదటిపేజీ తరువాయి

నిరాశలో మునిగిపోయిన ఈటలకు ఇలా అయినా కూల్ చేద్దామని బీజేపీ పెద్దల ప్లాన్‌గా తెలుస్తోంది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను కలవాలని ఈటలకు సూచించారు. దీంతో కాసేపటి క్రితం ఈటల రాజేందర్ అసోం సీఎంను కలిశారు. కేంద్రమంత్రి పదవి ఆశించి భంగపడిన ఈటలకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయమై హిమంత బిశ్వతో జరిగిన భేటీలో చర్చకు వచ్చినట్లుగా ప్రచారం సాగుతోంది. ఈటల రేపు అమిత్ షాను కలిసిన అనంతరం ఈ అంశంపై స్పష్టత రానుంది.

## మోదీ తీన్మార్

-మొదటిపేజీ తరువాయి

ప్రమాణస్వీకార కార్యక్రమానికి సార్క్ సభ్య దేశాల ప్రతినిధులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అధినేతలతో పాటు దేశ నలుమూలల నుంచి పలువురు రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు తరలివచ్చారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా , శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషన్, సీషెల్స్ దేశాధినేతలు హాజరయ్యారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ నితీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, నటులు షారుక్ ఖాన్, రజినీకాంత్, ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామితో పాటు పలువురు ప్రముఖులు ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు.

**మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరైన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

మోదీ 3.0 ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరయ్యారు. రాజ్యాంగ బాధ్యతల కారణంగా తాను ఈ కార్యక్రమానికి హాజరయ్యానని, తాను రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్నానని, ఈ కార్యక్రమానికి హాజరవ్వడం తన బాధ్యత అని ఖర్గే అన్నారు. నరేంద్ర మోదీని అభినందిస్తారా అని ప్రశ్నించగా.. తాను కలిస్తే చూస్తానని ఖర్గే సమాధానం ఇచ్చారు.

కేంద్ర మంత్రివర్గ ప్రమాణస్వీకార నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పాటు.. ఢిల్లీని నో ఫ్లై జోన్‌గా ప్రకటించారు. రాత్రి 11 గంటల వరకు ఈ ఆంక్షలు కొనసాగనున్నాయి.

## కేసీఆర్ ఇది చూడు... ఈ పడిగాపుల పాపం నీదే!

విత్తనాల కోసం రైతులు పడిగాపులు పడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ తిప్పికొట్టింది. ఈ పాపం మీదేనంటూ విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారంటూ 11 నెలల క్రితం ఓ మీడియా సంస్థ ప్రచురించిన స్క్రీన్‌షాట్‌ను కాంగ్రెస్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. అధికారం చేతిలో ఉందని కన్నుమిన్ను కానకుండా ప్రవర్తించి, అన్ని వ్యవస్థలను, మరీ ముఖ్యంగా మీడియాను మేనేజ్ చేసి పదేండ్లు జనం పడే బాధలను తొక్కిపెట్టారని ఆ ఫొటోకు రాసుకొచ్చింది. ఇప్పుడు ప్రజాపాలన రాగానే పదేండ్ల పనితనం ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని తెలిపింది. కట్టిన కాళేశ్వరం నుంచి మొదలుపెడితే ఎటుచూసినా తప్పులేనని, కేసీఆర్ పదేండ్ల పాపాన్ని తమపై రుద్దే దుర్మార్గానికి తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ రోజులు మళ్లీ రావడం కాదు.. మీ రాక్షస పాలనకు రోజులు దగ్గరపడి మీ కారు మూలకు పడిందన్న విషయం మళ్లీ గుర్తు చేయాలా మీ గులాబీలకు.. అని ప్రశ్నించింది. కాగా, గురువారం నాటి 'నమస్తే తెలంగాణ' దినపత్రిక మొదటి పేజీలో ఆదిలాబాద్‌లో విత్తనాల కోసం రైతులు క్యూలో నిల్చున్న ఫొటోను ప్రచురించింది.

# వారిద్దరూ లేకపోతే గందరగోళంలో ఎన్డీఏ కూటమి

**జనగామ:** కేంద్రంలో బీజేపీ పార్టీకి అనుకున్న విధంగా ఫలితాలు రాకపోవడంతో ఆ పార్టీ కీలక నేతలు ఆందోళనలో ఉన్నారని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు ఎగిరెగిరి పడటం మానుకొని దేశం, రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటింగ్ శాతం తగ్గిందన్నారు. ఇండియా కూటమి ఓటింగ్ 7 శాతం పెరిగిందని చెప్పారు. బీజేపీ ఓటింగ్ శాతం తగ్గడంతో మోదీ, అమిత్ షా లో భయం మొదలైందన్నారు. రామ మందిరం కట్టిన ఫైజాబాద్‌లో కూడా బీజేపీ అభ్యర్థి గెలవడం రాముడికి ఇష్టం లేదని చెప్పారు. ఎన్డీఏ కూటమి నుంచి చంద్రబాబు, నితీష్ కుమార్ వైదొలిగితే ఆ ప్రభుత్వమే గందరగోళంలో పడుతుందని హెచ్చరించారు. నేడు(ఆదివారం) జనగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి



మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ ప్రజలు తన పార్టీ మార్పును కూడా స్వాగతించారని చెప్పారు. 56 వేల మెజార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యాకు ఇచ్చారని ఉద్ఘాటించారు. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరిగిందని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి తాను రావడంతో ప్రజల తీర్పు ఎలా ఉంటుందోనని ఆందోళన చెందానని అన్నారు. అనేక మంది వారి స్థాయిని మరిచి తనపై ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ప్రజల చేతిలో ప్రజాస్వామ్యం భద్రంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజల గుండెల్లో పదిలంగా ఉందని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ ఓటమి ఊహించిందే, కానీ నాయకుల మైండ్ సెట్ ఇంకా మారట్లేదని విమర్శించారు. ప్రధాన మంత్రి అవుతానని చెప్పిన కేసీఆర్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ మున్ముందు ఉంటుందో, లేదో కూడా తెలియదని పరిస్థితి ఉందని సెటైర్లు గుప్పించారు. ఆ పార్టీ ఎమ్మెల్యేల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని కడియం శ్రీహరి విమర్శలు చేశారు.

# రేవంత్ ఆ డబ్బులు ఇవ్వాలి లేకపోతే

**సిద్దిపేట:** తెలంగాణలో రైతులు ఖరీఫ్ పనులు మొదలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా రైతు బంధుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం వర్షం పడగానే రైతుబంధు ఇచ్చేదని.. కానీ రేవంత్ ప్రభుత్వం మీనామేషాలు లెక్కిస్తోందని ధ్వజమెత్తారు. పంట సాగుకు ముందే ఎకరాకు రైతుబంధు రూ.7500 ఇస్తామన్నారని.. ఇచ్చిన హామీకు సీఎం రేవంత్ కట్టుబడి ఉండాలని కోరారు. రైతులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విఫలం అయ్యారని ఫైర్ అయ్యారు. నేడు(ఆదివారం)నంగునూర్ మండలం అక్కెనపల్లిలో మొట్టమొదటి అయిల్ ఫామ్ క్రాప్ కటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగులో కోకో, కాఫీ పంట చేసుకునే అవకాశం ఉందన్నారు. కోకో సాగుతో ఆయిల్ ఫామ్ రైతులకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. ఫామాయిల్‌పై కేంద్ర సుంకం మొత్తం ఎత్తివేసిందని చెప్పారు. కేంద్రం నిర్ణయంతో ఇక్కడి రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫామాయిల్‌పై కేంద్ర సుంకం కచ్చితంగా తగ్గించాలని డిమాండ్ చేశారు. కష్టం డ్యూటీ 15శాతం పునరుద్ధరిస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతులను చిన్న చూపు చూస్తోందని మండి



పడ్డారు. ఏడాదికి ఇచ్చే క్రాప్ మెంయిటనెన్స్ రూ.4000వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనుము, విత్తనాలు దొరకడం లేదని రైతులు ఫిర్యాదు చేస్తున్నారని.. ప్రభుత్వం రైతులకు ఈ విత్తనాలు సకాలంలో అందజేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చి రొట్టె, విత్తనాల కొరత లేకుండా చూడాలని కోరారు. వడ్లకు రూ.500ల బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నాలకు మాత్రమే అంటున్నారని.. అలా కాకుండా అన్ని వడ్లకు బోనస్ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

దగా చేయడం మంచిది కాదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.. కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు హితవు

వానాకాలం వచ్చినా రైతుల పంట పెట్టుబడి సాయంపై ప్రభుత్వం నోరు మెదపడం లేదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. పంట సాగు కంటే ముందే ఎకరాకు ఇస్తామన్న రూ.7500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలో ఆయిల్‌పామ్ ఆయిల్‌పామ్ తొలి పంటను ఆదివారం నాడు రైతులు తీశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోరైతు నాగేందర్ కోరిక మేరకు మొదటి పంటను మాజీ మంత్రి హరీశ్‌రావు కోశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. క్రాప్ మెయింటెనెన్స్ కింద ప్రభుత్వం రైతుకు ఏడాదికి రూ.4200 ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సహకారం లేకపోవడంతో పామాయిల్ పంటపై రైతులు ఆసక్తి చూపించడం లేదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇస్తామన్న రైతు భరోసా నిధులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పచ్చిరొట్ట, జిలుగ, జనుము విత్తనాల సరఫరా చేయని దుస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానిది అని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన నిదులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. దగా చేయడం మంచిది కాదని హితవు పలికారు.

## మహబూబాబాద్ జిల్లాలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లాలో అర్ధరాత్రి దొంగల బీభత్సం సృష్టించారు. అడ్డు వచ్చిన వారిని తీవ్రంగా గాయపరిచి అందినకాడికి దోచుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి గ్రామంలో శనివారం అర్ధరాత్రి దొంగపడి గ్రామానికి చెందిన బైరోజు సుజాత అనే మహిళ మెడలో



నుంచి పుస్తెలతాడు ఎత్తుకెళ్లారు.ఈ క్రమంలో దొంగలను సుజాత ప్రతిఘటించడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. అదే గ్రామానికి చెందిన మరొకరు వ్యక్తి పట్టిండ్ల రవికి తలను పగలగొట్టిన దొంగలు ఇంట్లో నగదను ఎత్తుకెళ్లారు. దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను గ్రామస్తులు హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం



హైదరాబాద్: మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. మంత్రాల పేరిట అత్యాచారం చేశాడు. వివరాల్లోకి వెళితే.. కిష్టపూర్లో నివాసం ఉంటున్న ఒడిశా వాసి తన భార్య ఆరోగ్యం బాగోలేదని సహద్యోగి షేక్ మోసిన్ (41)కు చెప్పుకున్నాడు. అయితే తనకు తెలిసిన మంత్రం వేసి నయం చేస్తానని నమ్మించాడు. అతని మాటలు నమ్మిన బాధితుడు తన భార్యను మోసిన్ వద్దకు తీసుకువెళ్లాడు. అందరూ బయటే ఉండాలని.. మంత్రం వేస్తానని చెప్పి ఆమెను గదిలోకి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాధితురాలు అవమానంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితుడి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# షర్మిళపై కాంగ్రెస్‌లో తిరుగుబాటు

**కడప :** ఏపీలో షర్మిల అనుకున్నది సాధించగలిగారా? కాంగ్రెస్ పార్టీని మెరుగైన స్థితికి తీసుకెళ్లగలిగారా? అంటే మొదటి దానికి సంతృప్తికరమైన సమాధానం వస్తోంది.రెండో దాని విషయంలో మాత్రం లేదనే జవాబు వస్తోంది. అన్నతో విభేదించి తెలంగాణలో పార్టీ పెట్టారు షర్మిల. అక్కడ అనుకున్న స్థాయిలో రాణించలేకపోయారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణలోని రాజకీయం చేయాలని భావించారు. కానీ కాంగ్రెస్ హై కమాండ్ అందుకు అనుమతించలేదు. ఏపీ పగ్గాలు అప్పగించింది. అయితే అక్కడ కాంగ్రెస్ అధ్యక్ష స్థానం దక్కించుకున్న షర్మిల.. పార్టీ బలోపేతం కంటే అన్న జగన్ పతనాన్ని ఎక్కువగా కోరుకున్నారు. అందులో మాత్రం సక్సెస్ అయ్యారు. ఆమె పోరాట ఫలితమే కడప జిల్లాలోవైసిపి పతనం.కానీ ఆమె పోరాటం కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చలేదు.కడప జిల్లా ప్రజలు మనసు మార్చేందుకు షర్మిల చేయని ప్రయత్నం అంటూ లేదు.కడప ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఆమె జిల్లా ప్రజలకు ఎన్నో రకాలుగా వినతులు ఇచ్చారు.ఆ మహానేత బిడ్డగా కొంగుచాచి అడుగుతున్నాను



ఓటు వేయండి అని కోరారు.ఆమె తరుపున వివేక భార్య, కుమార్తె సైతం ప్రచారం చేశారు. వివేకానంద రెడ్డి ని హత్య చేసిన వారికి అండగా నిలబడతారో? బాధితులకు అండగా నిలబడతారో? తేల్చుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.అయితే ప్రజలు మాత్రంఆమె మాటను విశ్వసించారు కానీ.ఆమెను ఆదరించలేదు. కూటమి వైపు మొగ్గు చూపారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభావాన్ని చూపారు. 10 సీట్లకు గాను ఏడు చోట్ల కూటమి అభ్యర్థులను గెలిపించారు. కానీ పార్లమెంట్ స్థానానికి వచ్చేసరికి త్రిముఖ పోటీలో అవినాష్ రెడ్డి ని గెలిపించారు. వైసిపి అసెంబ్లీ అభ్యర్థులు గెలవడం ద్వారా షర్మిల లక్ష్యం నెరవేరినా.. ఎంపీగా అవినాష్ రెడ్డి గెలుపు మాత్రం షర్మిలకు రుచించని విషయం.అయితే ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. కేవలం జగన్ ను దెబ్బతీయాలని షర్మిల చేయని ప్రయత్నం అంటూ లేదు. ఆ విషయంలో మాత్రం ఆమె సక్సెస్ అయ్యారు. కానీ కాంగ్రెస్ పార్టీని లైమ్ లైట్లో తీసుకురావడంలో మాత్రం ఫైలయ్యారు. నిన్నటి వరకు ఆమె కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపం అవుతారని భావించిన వారు నీరుగారిపోయారు. పార్టీలో సైతం ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. ఎన్నికల్లో టికెట్లు అమ్ముకున్నారన్న ఆరోపణ ఇప్పుడు బయటకు వచ్చింది. విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలనుకున్న సుంకర పద్మశ్రీ తాజాగా మీడియా ముందుకు వచ్చారు. షర్మిలపై ఆరోపణలు చేశారు. ఆమెతో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి లాభం లేదని.. టిక్కెట్లు సైతం అమ్ముకున్నారని ఆరోపించారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో సైతం షర్మిలపై తిరుగుబాటు ప్రారంభం అయినట్టు కనిపిస్తోంది.

## జుక్కల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి కేటాయించాలి



**వాస్తవ నేస్తం,జుక్కల్:** ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావుకు ఎమ్మెల్యే పదవి కేటాయించాలని డోగ్లి మండల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గ ఏర్పడి నను ఇంతవరకు ఇంతవరకు మంత్రి పదవి కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇక్కడ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఈసారైనా జుక్కల్ నియోజకవర్గానికి మంత్రి పదవి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి మండల యువ నాయకులు శ్రీకాంత్ పటేల్, హన్మంత్, వెంకటేశ్, బస్వరాజ్ మహేష్, మిరాజ్, సాయిలు, యాదవ్ రావ్,తదితరులు పాల్గొన్నారు.

## కూతురే పెద్ద కొడుకై తల కొరివి పెట్టిన నవ్య

**వాస్తవ నేస్తం, బెల్లంపల్లి** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం ఐబీ తాండూర్ కు చెందిన తాటిపాముల రవికుమార్ కు గత కొన్ని నెలలుగా కిడ్నీలు పాడయి హైదరాబాదు నిమ్స్ లో చికిత్స పొందుతూ దాదాపుగా పది లక్షల వరకు ఖర్చు చేసినా ఆరోగ్యం విషమించడంతో శనివారం రోజు మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. మృతుడి అన్న శాంభమూర్తి, తమ్ముడు రాంప్రసాద్ కు కొడుకులు ఉన్నా వారు తల కొరివి పెట్టడానికి ఊరి



పెద్ద మనుషులు, బంధువులు పిలిచినా వారు ఒప్పుకోలేదు. దీంతో మృతుడి పెద్ద కుమార్తే కావ్య పెద్ద కుమారుడి బాధ్యతను తీసుకుని తల కొరివి పెట్టింది. కన్న కూతురే కొడుకుగా మారి తల కొరివి పెట్టడం అక్కడ ఉన్నవారిని కలిచి వేసింది.

## నుజ్జునుజ్జయిన కారులో ఇరుక్కుపోయిన బాలుడు.. రెండు గంటల పాటు నరకయాతన

సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కంది దగ్గర జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ కారును రెండు లారీలు ఢీకొట్టడంతో నుజ్జునుజ్జయ్యింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మరణించగా.. ఒక బాలుడు మాత్రం కారులోనే ఇరుక్కుపోయి దాదాపు రెండు గంటల పాటు నరకయాతన అనుభవించాడు. కారు ముందు భాగంలో కాళ్లు ఇరుక్కుపోయి విలవిల్లాడుతున్న బాలుడిని చూసిన స్థానికులు అతన్ని రక్షించేందుకు చాలాసేపు శ్రమించారు. ఒకవైపు ధైర్యం చెబుతూనే.. జేసీబీ, గునపాల సాయంతో అతి కష్టం మీద బాలుడిని సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు

## బావిలో పడిన మహిళను కాపాడిన ఫైర్ సిబ్బంది

**రాజన్న సిరిసిల్ల :** బావిలో పడిన మహిళను ఫైర్ సిబ్బంది కాపాడిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వేములవాడ పట్టణానికి చెందిన కూర రాజమణి(45) అనే మహిళ బద్దిపోచమ్మ వీధిలో ప్రమాదవశాత్తు బావిలో జారి పడింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని మహిళను బయటకి తీశారు. ఈ ప్రమాదంలో బావిలో పడిన రాజమణికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను పోలీసులు 108 వాహనంలో ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆర్ఎస్ఎస్ నుంచి.. కేంద్ర మంత్రి వరకు.. 'బండి' ప్రయాణం సాగిందిలా

**హైదరాబాద్:** మరికొద్ది సేపట్లో నరేంద్ర మోదీ సర్కారు ముచ్చటగా మూడవసారి కొలువు తీరనుంది. ఇవాళ రాత్రి 7.15 గంటలకు ఆయన దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. మోదీతో పాటు ఆయన కేబినెట్ మంత్రులుగా దాదాపు 50 మంది ప్రమాణస్వీకారం చేయబోతున్నారని తెలుస్తోంది. అయితే తెలంగాణ నుంచి ఇద్దరికి మంత్రి పదవి వరించనుందని తెలుస్తోంది. అందులో ఒకరు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పేరు ఖరారైంది. ఈ నేపథ్యంలో ఆయన వ్యక్తిగత ప్రొఫైల్‌ను గమనిద్దాం.

**బండి సంజయ్ వ్యక్తిగత వివరాలు..**

బండి సంజ్జ 11 జూలై 1971లో పుట్టారు. తండ్రి పేరు బండి నర్సయ్య, తల్లిపేరు శకుంతల. కాగా ఆయన సోదరి శైలజ, సోదరులు బండి శ్రవణ్ కుమార్, బండి సంపత్ కుమార్ ఉన్నారు. ఇక బండి సంజయ్ భార్య పేరు బండి అపర్ణ (ఎస్బీఐ ఉద్యోగి). పిల్లల పేర్లు సాయి భగీరత్, సాయి సుముఖ్. బండి సంజయ్ మున్నూరుకాపు (బీసీ డి) సామాజిక వర్గానికి చెందినవారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన ఆయన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కాగా బాల్యం నుంచే ఆయన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో స్వయం సేవకుడిగా పనిచేశారు. అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్‌లో పట్టణ కన్వీనర్, పట్టణ ఉపాధ్యక్షునిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా క్రియాశీలకంగా వ్యవహరించారు. ఇక కరీంనగర్ కో-ఓపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో రెండు పర్యాయాలు (1994-1999బీ 1999-2003) డైరెక్టర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు.

## యాదగిరిగుట్టలో భక్తుల సందడి

యాదాద్రి భువనగిరి : యాదగిరిగుట్టకు భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు కావడంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. భక్తజనంతో ఆలయ మాఢవీధులు, క్యూలైన్లు, ప్రసాద విక్రయశాలలు కిక్కిరిసిపోయాయి. లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో భక్తుల కొలాహలం నెలకొన్నది. ఆదివారం సెలవు కావడంతో ఆలయ మాఢవీధులు, క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com